జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నల్లగొండ

## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

గురువారం 6 నవంబర్ 2025 పేజీలు : 14


2 లో..



## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

# భక్తి శ్రద్ధలతో కార్తీక పౌర్ణమి...

-భక్తులతో కిటకిటలాడిన శైవ క్షేత్రాలు

-పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు



3 లో..

కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం నిడమానూరు మండలంలోని శివాలయాలన్ని భక్తులతో పొట్టేత్తాయి. శివనామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. అదేవిధంగా మండలంలోని నిడ ,వేంపాడు, రాజన్నగూడెం,శివాలయాల్లో,శాఖాపురం సాయిబాబా స్థూపం వద్ద పెద్ద సంఖ్యలో పాల్గొని దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు.

## బీసీ విద్యార్థి సంఘాల నిరాహార దీక్షకు మద్దతు




**చిట్యాల నవంబర్ 05(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ఉస్మానియా యూనివర్సిటీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో చేస్తున్న నిరాహార దీక్షకు మద్దతు తెలిపిన చిట్యాల నాయకులు గోలి మహేష్,బైకానీ నాగరాజ్ అనంతరం మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని చేస్తున్న నిరాహారదీక్షకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్లో బిల్ పాస్ అయ్యేందుకు అన్ని పార్టీలు కృషి చేయాలని అన్నారు.

## మద్యం మత్తులో డ్రైవింగ్ చేయవద్దు ...ఎస్సై బాబు

**మఠంపల్లి నవంబర్ 5 (ప్రజాజ్యోతి)**




మఠంపల్లి మండలం నాగార్జున సిమెంట్ ఫ్యాక్టరీ నందు లారీ డ్రైవర్లకు రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పిస్తున్న ఎస్సై బాబు దూర ప్రయాణాలు చేసేటప్పుడు విశ్రాంతి తీసుకుంటూ ముందుకు వెళ్లాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని మద్యం మత్తులో వాహనాలు నడపవద్దని కోరారు. అధిక లోడుతో వెళ్తున్న వాహనాలు నెమ్మదిగా వెళ్లాలని సూచించారు.

## యాదగిరిగుట్టలో భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి శోభా..

శివలింగ ఆకార రూపంలో వెలుగులు

విరజిమ్ముతున్న దీపాలు..

పుణ్యక్షేత్రం భక్తి పారవశంతో ప్రత్యేక పూజలు..



యాదగిరిగుట్ట, నవంబర్ 05 (ప్రజా జ్యోతి): యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని భక్తులు పూజలు, సత్యనారాయణ స్వామి వ్రతాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. బుధవారం ఎండోమెంట్ కమిషనర్ ఆదేశాలతో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని ఆలయంలో వివిధ ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలతో భక్తుల్లో ఆధ్యాత్మికత, సంప్రదాయాలను ప్రోత్స హించే లా దేవాలయం ప్రత్యేక కార్యక్రమాల కు శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో దీపోత్సవం కన్నుల పండుగ నిర్వహించారు. ఇందులో పాల్గొన్న వందలాది భక్తులు శివాలయం, ఆలయం వెలిగించిన దీపాలతో ఆ ప్రాంతమంతా...మిగతా 2లో

## కనువిందు చేస్తున్న కార్తీక పౌర్ణమి శోభా..

**యాదగిరిగుట్ట నవంబర్ 05 (ప్రజా జ్యోతి)**

:యాదగిరి గుట్ట మండలం సైదాపురం గ్రామంలో ఉన్న వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తి శ్రద్ధ లతో స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు ఆలయ ప్రాంగణం లో భక్తులు 365వత్తుల తో దీపారాధన చేసి నిండు పున్న మి వెలుగు లతో భక్తులు తరించారు



## ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ తరలిన బీసీ శ్రేణులు

పేజీ 7లో

# కోదాడ లో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

### కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయాలకు పోటెత్తిన భక్తులు







**కోదాడ టౌన్,నవంబర్ 05 (ప్రజా జ్యోతి):**

కార్తీక పౌర్ణమి సందర్భంగా కొదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం, రామాలయం, రఘునాథ స్వామి దేవాలయం, అయ్యప్ప స్వామి దేవాలయంతో పాటు పట్టణంలోని అన్ని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచే భారీ సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకున్నారు. మహిళలు కార్తీక దీపాలు వెలిగించి, శివలింగానికి అభిషేకాలు జరిపి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం ప్రాధాన్యతను పురస్కరించుకుని భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తుల రాక దృష్ట్యా ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



# పరిశ్రమల స్థాపన తో పారిశ్రామిక వికేంద్రీకరణకు ప్రాధాన్యత



## ఫ్యాబెక్స్ స్టీల్ స్ట్రక్చర్ కంపెనీ ప్రారంభం

## స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలి

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల నవంబర్ 02 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

పరిశ్రమల స్థాపన తో పారిశ్రామిక వికేంద్రీకరణ కు ప్రాధాన్యత లభిస్తుంది ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఆదివారం నాడు చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామ పరిధిలో నూతనంగా ఏర్పాటుచేసిన ఫ్యాబెక్స్ స్టీల్ స్ట్రక్చర్ కంపెనీ ని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య, మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్,ఎండి చావా వేణు మాధవన్, సీఈవో రమణ్ రాజ్ లతో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అందులో భాగంగానే సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలకు ప్రభుత్వం సహకరిస్తుందని అన్నారు.ప్రైవేట్ పరిశ్రమలను రాష్ట్రానికి ఆహ్వానించి స్థానిక యువతకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకుంటుందన్నారు. జిల్లాలో పరిశ్రమల స్థాపించడం ద్వారా పారిశ్రామిక వికేంద్రీకరణకు ప్రాధాన్యత ఇస్తుందని ఇది ప్రాంతాల అభివృద్ధికి దోహదం చేస్తుందని అన్నారు. వెలిమినేడు గ్రామ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్యాబెక్స్ స్టీల్ స్ట్రక్చర్ కంపెనీలో పని చేసేందుకు స్థానిక నిరుద్యోగ యువతను ఉద్యోగులుగా, కార్మికులుగా కంపెనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు. వెలిమినేడు పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్యాబెక్స్ స్టీల్ స్ట్రక్చర్ కంపెనీ వల్ల ఎలాంటి పొల్యూషన్ లేకుండా స్థానిక ప్రజలకు, పర్యావరణానికి హాని కలిగించకుండా కంపెనీని నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెలిమినేడు సింగిల్ విండో చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, అంతటి నరసింహ గౌడ్, మారగొని ఆంజనేయులు, వనమా వెంకటేశ్వర్లు, బొంతల అంజి రెడ్డి, కాటం సత్తయ్య, కొంపెల్లి వెంకటరెడ్డి, కంపెనీ ప్రతినిధులు రవికుమార్ సిబ్బంది పాల్గొన్నారు.









# భక్తి శ్రద్ధలతో కార్తీక పౌర్ణమి...

-భక్తులతో కిటకిటలాడిన శైవ క్షేత్రాలు

-పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు






నిడమానూరు,నవంబర్05(ప్రజాజ్యోతి)

:కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం నిడమానూరు మండలంలోని శివాలయాలన్ని భక్తులతో పోటెత్తాయి.శివనామస్మరణతో ఆలయాలు మార్మోగాయి.అదేవిధంగా మండలంలోని నిడ ,వేంపాడు,రాజన్నగూడెం, శివాలయాల్లో,శా ఖాపురం సాయిబాబా స్థూపం వద్ద పెద్ద సంఖ్యలో పాల్గొని దీపాలు వెలిగించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అదేవిధంగా మండలంలోని పురాతన దేవాలయమైన శివాలయాల్లో తెల్లవారుజాము నుంచే మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని దీపాలు వెలిగించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయాల్లో కార్తీక దీపారాధన కార్యక్రమం సాయంత్రం ఘనంగా జరిగింది.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భగవంతున్ని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా రాజన్నగూడెం లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో,రాజన్నగూడెం,నిడమనూరు వేంపాడు శివాలయాలల్లో కార్తీక దీపారాధన సామూహిక అభిషేక కార్యక్రమాలు శ్రీనివాస్ శర్మ, మోహన్ శర్మల ఆధ్వర్యంలో ఘనంగా



నిర్వహించారు. అదేవిధంగా అదేవిధంగా కార్తీక దీపారాధన చేశారు.ఈకార్యక్రమంలో దేవస్థానం అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ,శివ స్వాములు, ఆంజనేయ స్వాములు, వ్యాపారస్తులు,వ ుహిళలు,అధిక సంఖ్యలో, తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి శోభా..





శివలింగ ఆకార రూపంలో వెలుగులు విరజిమ్ముతున్న దీపాలు..

పుణ్యక్షేత్రం భక్తి పారవశంతో ప్రత్యేక పూజలు..

(మొదటి పేజీ తరువాయి)

కాంతివంతంగా మారడంతో భక్తులు ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు. మహిళల కోసం ప్రత్యేకంగా వాయినాలు కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. మహిళలు సాంప్రదాయంగా పాల్గొని వందలాది దీపాలు వెలిగించి, పూజలు చేసి, హారతులు సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తుల క్షేమం కోరారు. ఆలయ అధికారులు, సిబ్బంది కలిసి ఏర్పాట్లు సమగ్రంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గజాలా హష్మి హైదరాబాద్ వాసి

న్యూయార్క్

వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్‌గా డెమోక్రాట్ గజాలా హష్మీ విజయం సాధించారు. అమెరికా రాష్ట్రాల్లో ఈ పదవికి ఎన్నికైన తొలి ముస్లిం మహిళగా ఆమె సరికొత్త రికార్డు సృష్టించారు. హైదరాబాద్‌కు చెందిన గజాలా నాలుగేళ్ల ప్రాయంలో తన తల్లి, సోదరుడితో కలిసి అమెరికాలోని జార్జియాకు వెళ్లారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో పీహెచ్‌డీ పూర్తి చేసిన ఆమె తండ్రి ప్రసిద్ధ విశ్వవిద్యాలయంలో ఉపాధ్యాయుడిగా పనిచేసేవారు. చదువుల్లో అద్భుత ప్రతిభ కనబరుస్తూ అనేక స్కాలర్‌షిప్పులు, ప్రోత్సాహకాలు అందుకున్న గజాలా.. జార్జియా సదరన్ విశ్వవిద్యాలయంలో బీఏ ఆనర్స్ చదివారు. అట్లాంటాలోని ఎమరి వర్సిటీ నుంచి సాహిత్యంలో పీహెచ్‌డీ చేశారు. అజహర్‌తో వివాహం అనంతరం గజాలా 1991లో రిచ్‌మండ్ ప్రాంతానికి మారారు. 30 ఏళ్ల పాటు ఆమె అక్కడే రేనాల్డ్స్ కమ్యూనిటీ కళాశాలలో ప్రొఫెసర్‌గా పనిచేశారు. 2019లో ఆమె తొలిసారిగా అమెరికా ఎన్నికల్లో గెలుపొందారు. 2024లో ఆమె సెనేట్ విద్య, వైద్య కమిటీ ఛైర్‌పర్సన్‌గా డెమోక్రటిక్ పార్టీ తరఫున ఎన్నికయ్యారు.

## మార్పుకోసం..నవశకం కోసం ఈ ప్రస్థానం

న్యూయార్క్‌లోని కొత్తతరానికి థాంక్యూ

నెహ్రూ ప్రసంగం 'ట్రిస్ట్ విత్ డెస్టినీ'ని ప్రస్తావన

న్యూయార్క్ మేయర్ జొహ్రాన్ మమ్‌దాని

న్యూయార్క్

అమెరికా స్థానిక ఎన్నికల్లో న్యూయార్క్ మేయర్ పదవిని డెమొక్రటిక్ పార్టీకి చెందిన జొహ్రాన్ మమ్‌దానీ సొంతం చేసుకున్నారు. ఆ స్థానాన్ని దక్కించుకున్న తొలి ఇండియన్-అమెరికన్ ముస్లింగా చరిత్ర సృష్టించారు. విజయానంతరం ఆయన మాట్లాడుతూ.. భారత మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ప్రస్తావన తీసుకువచ్చారు. మార్పు కోసం, నవ శకం కోసం ఈ రాత్రి తీర్పు వెల్లడైంది. జనవరి ఒకటిన నేను మేయర్‌గా ప్రమాణస్వీకారం చేస్తాను అని జొహ్రాన్ వెల్లడించారు. ఈ సందర్భంగా నెహ్రూ ప్రసంగం 'ట్రిస్ట్ విత్ డెస్టినీ'ని ప్రస్తావించారు. నవశకం వైపు అడుగువేసినప్పుడు, ఒక శకం ముగిసినప్పుడు, సుదీర్ఘ అణచివేతకు గురైన జాతి నుంచి గళం వినిపించినప్పుడు.. చరిత్రలో ఇలాంటి క్షణాలు అరుదుగా వస్తాయి' అని తన విజయానికి ఆపాదించి మాట్లాడారు. ఈ విజయాన్ని కట్టబెట్టిన తన మద్దతుదారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. న్యూయార్క్‌లోని కొత్తతరానికి థాంక్యూ. మేం మీకోసం పోరాడుతాం.. ఎందుకంటే మేం మీలాంటివాళ్లమే. మన చేతుల్లోనే భవిష్యత్ ఉంది. రాజవంశాన్ని కూల్చివేశాం. ట్రంప్.. ఇదంతా మీరు చూస్తున్నారని నాకు తెలుసు. మీకు చెప్పడానికి నా వద్ద నాలుగు మాటలు ఉన్నాయి. సౌండ్ పెంచండి. మీరు మాలో ఎవరినైనా చేరుకోవాలంటే మా అందరినీ దాటాలని మమ్‌దానీ నేరుగా ట్రంప్‌ను ఉద్దేశించి మాట్లాడారు. ఆయన అలా మాట్లాడుతుంటే.. ఇది ప్రారంభమా వుతుంది అని ట్రూత్ సోషల్‌లో అధ్యక్షుడు రాసుకొచ్చారు. అలాగే రిచర్డ్ అనే ట్యాక్సీ డ్రైవర్‌తో కలిసి సిటీ హాల్‌లో వెలుపల 15 రోజులు నిరాహార దీక్ష చేసిన స్టోరీని వెల్లడించారు. ఇది మీ నగరం, ప్రజాస్వామ్యం మీది.. అని వ్యాఖ్యానించారు. అలాగే తన తల్లిదండ్రులకు ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. నన్ను తీర్చిదిద్దింది మీరే. నేను మీ కుమారుడిని అయినందుకు గర్వంగా ఉందని అన్నారు. సోషలిస్ట్ భావజాలం ఉన్న మమ్‌దానీ న్యూయార్క్ మాజీ గవర్నర్ ఆండ్రూ క్యూమోపై విజయం సాధించడం విశేషం. ఉగాండా జాతీయుడైన మహమూద్ మమ్‌దానీ- భారతీయ సినీ డైరెక్టర్ మీరానాయర్‌కు జన్మించిన సంతానమే జొహ్రాన్. ఈ ఎన్నికను ట్రంప్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. ఆయనే స్వయంగా ప్రచారంలో పాల్గొన్నా కూడా ఫలితం లేకపోయింది. ఇక, అతిపిన్న వయస్సు (34 ఏళ్ల)లో న్యూయార్క్ మేయర్‌గా ఎన్నికైన వ్యక్తిగా మమ్‌దానీ రికార్డ్ సృష్టించారు. విజయం తర్వాత మేయర్ ఆఫీస్ దృశ్యాలను సోషల్ మీడియాలో షేర్ చేశారు.

## కుటుంబ కలహాలతో బిడ్డతో సహా తల్లి ఆత్మహత్య

హైదరాబాద్,

కుటుంబ కలహాలతో వివాహిత తన కుమార్తెతో కలిసి ఆత్మహత్యకు పాల్పడ్డారు. అయితే గుర్తు తెలియని శవంగా పోలీసులు భద్రపరిచారు. చివరకు దర్యాప్తులో ఆమెను కీర్తిక అగర్వాల్‌గా గుర్తించారు. లేక్ పోలీసుల వివరాల ప్రకారం..పాతబస్తీలో నివాసముంటూ వ్యాపారం చేస్తున్న పృథ్విలాల్, చార్టెడ్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్న కీర్తిక అగర్వాల్(28) దంపతులు. వీరికి రెండేళ్ల కుమార్తె బియ్యారా ఉంది. దంపతుల మధ్య గొడవలతో ఆమె ఏడాదిన్నర కిందటే బహదూర్‌పురలో నివాసముంటున్న తల్లిదండ్రుల వద్ద కుమార్తెతో కలిసి ఉంటోంది.

# సౌర విద్యుత్తును వినియోగించుకోవాలి

**సోలార్ అపెక్స్ తో విద్యుత్ బిల్లులపై 100% ఆదా**

**సోలార్ విద్యుత్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ**

**పరిశుభ్రమైన ,ఆకుపచ్చ స్థిరమైన శక్తి సోలార్ అపెక్స్**

**కోదాడలో ఎం.ఎం సోలార్ సొల్యూషన్స్ ప్రారంభం**

**కోదాడ టౌన్, నవంబర్ 05 (ప్రజా జ్యోతి):**

యువత ఆధునిక వ్యాపార సంస్థలను ఎంచుకోవడం అభినందనీయం... టిపిసిసి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి





ప్రజలు సోలార్ విద్యుత్తును వినియోగించుకొని విద్యుత్ బిల్లులను ఆదా చేసుకోవాలని టిపిసిసి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మహబూబ్ జానీ, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు,అల్తాఫ్ హుస్సేన్ లు అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని నయా నగర్ చిన్న మసీదు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎం.ఎం సోలార్ సొల్యూషన్స్ ను వారు ప్రారంభించి మాట్లాడారు. సోలార్ అపెక్స్ తో సౌర విద్యుత్తును సులభతరం చేస్తుందన్నారు. సౌర విద్యుత్తు ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం 78 వేల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తుందన్నారు ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు ఎం ఎం సోలార్ సొల్యూషన్స్ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించి వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. యువత ఆధునిక వ్యాపారాలను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు ఈ కార్యక్రమంలో ఎం ఎం సోలార్ సొల్యూషన్స్ నిర్వాహకులు షేక్ మోసిన్, ఎపెక్స్ మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ షోహబ్ అలీ, కో ఫౌండర్ మహమ్మద్ నాజీమ్ షరీఫ్, సేల్స్ హెడ్ షకీబ్ ,ఇర్ఫాన్, నాయకులు మహబూబ్ జానీ, అల్తాఫ్ హుస్సేన్, కందుల కోటేశ్వరరావు, షేక్ షఫీ, షాబుద్దీన్, గంధం యాదగిరి, భాజాన్,జహీర్, మహమూద్, అంబటి కర్ర శ్రీనివాసరావు కంపెనీ ప్రతినిధులు స్థానిక యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు జన్మదిన వేడుకలు





**కోదాడ టౌన్, నవంబర్ 05 (ప్రజా జ్యోతి):**

కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు జన్మదిన వేడుకలు బుధవారం కోదాడ పట్టణంలోని వారి నివాసంలో అనంతగిరి లోని రామాలయంలో వేనేపల్లి అభిమానుల మధ్య ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ముందుగా రామాలయంలో స్వామివారికి వేనేపల్లి దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్ని పార్టీల నాయకులు, పట్టణ ప్రముఖుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దంపతులను శాలువా, పూల బొకే, గజమాలలతో ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. వారు ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, ఎర్నేని బాబు, కందుల కోటేశ్వరరావు, కీసర సంతోష్ రెడ్డి, వేనేపల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులపై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి : నెమ్మది వెంకటేశ్వర్లు.

**నడిగూడెం, నవంబర్ 5, ప్రజా జ్యోతి**

గ్రామ పంచాయతీ కార్మికులపై దాడి అప్రాజస్వామికని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు తీవ్రంగా ఖండించారు.మంగళవారం గ్రామ పంచాయతీ ఆవరణలో పెంపుడు కుక్క మరణించిన విషయం తెలుసుకొని పెంపుడు కుక్కయజమాని, బంధువులు కార్మికులపై దాడి చేసిన విషయం తెలుసుకొని బుధవారం నడిగూడెం మండల కేంద్రానికి జిల్లా సిఐటియు బృందంతో విచ్చేసి దాడి పూర్వ పరాలను కార్మికుల ద్వారా తెలుసుకొని దాడికి గురైన కార్మికులు చిమట నాగరాజు సుభాని,దున్న భూమేష్,వెంకటమ్మ, ఉపేంద్ర లను పరామర్శించి వారికి



సంఘీభావం ప్రకటించారు.దాడి చేసిన వారిని శిక్షించాలని, భవిష్యత్తులో పంచాయతీ కార్మికులపై దాడులు పునరావృత్తం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని స్థానిక యస్ఐని కోరారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ కార్మికుల పక్షాన సిఐటియు నిరంతరం పనిచేస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.కార్మికులపై ఎవరు దాడి చేసినా సహించేది లేదని హెచ్చరించారు.గ్రామ పంచాయతీ కార్మికులకు న్యాయం జరగకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సోమపంగు రాధాకృష్ణ, సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న,మధుసూదన్, అన్వర్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ మండప నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేత.

**నడిగూడెం, నవంబర్ 5, ప్రజా జ్యోతి**

నడిగూడెం మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామస్వామి దేవాలయమునకు అనుసంధానంగా నిర్మించుచున్న కళ్యాణ మండప నిర్మాణమునకు నడిగూడెం గ్రామానికి కీర్తిశేషులు శంభుని సత్యనారాయణ జ్ఞాపకార్థం వారి సతీమని శంభుని దుర్గాబాయి,కుమారులు వెంకట్ ప్రసాద్,ఎస్ఎన్ మూర్తి 30116-00 రూపాయల విరాళమును ఆలయ కమిటీ సభ్యులకు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బవిరిశెట్టి వెంకటరత్నం, కమిటీ సభ్యులు కె వి ఎస్ ఎన్ గుప్తా,వందనపు సూర్యప్రకాశరావు, వందనపు మోహన్ రావు, వందనపు చంద్రమోహన్, వందనపు దయాకర్,గజ్జి అప్పారావు పాల్గొన్నారు.



# రజక వృత్తిదారుల సంఘం మండల కమిటీ ఎన్నిక

చిట్యాల నవంబర్ 05 (ప్రజా జ్యోతి ప్రతినిధి): తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం చిట్యాల మండల అధ్యక్షుడిగా రుద్రారపు పెద్దులు, ప్రధాన కార్యదర్శి గా ఐతరాజు యాదయ్య లు ఎంపికైనట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చెర్కు పెద్దులు తెలిపారు. చిట్యాల లో మంగళవారం నాడు జరిగిన రజక వృత్తిదారుల మండల మహాసభ లో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు తెలిపారు. మండల కమిటీ నూతన గౌరవ సలహాదారులు గా ఎద్దులపురి క్రిష్ణ,ఆనగంటి ముత్యాలు, గౌరవ అధ్యక్షులు గా దామనూరి కనకయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఐతరాజు నర్సింహా, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా గోలి మహేష్ లతో పాటు మరో 15 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు అని తెలిపారు.



# అయ్యప్ప మాల ధారణ శుభముహూర్తం గురు స్వాముల ఆధ్వర్యంలో నూతన విగ్రహ ప్రతిష్ట మాలాధారణ





**మునుగోడు, నవంబర్, 05, (ప్రజా జ్యోతి)**

మునుగోడు మండల కేంద్రంలోని అయ్యప్ప సన్నిధానం లోని నూతన విగ్ర ప్రతిష్ట కార్యక్రమం మరియు గురు స్వాముల ఆధ్వర్యంలో శ్రీ హరిహరసూత్ర అయ్యప్ప స్వామి కార్తీక పౌర్ణమి శుభ దినాన అయ్యప్ప భక్తులు కనీసాములు ఘంట స్వామి గదా స్వాములు మాలలు ధరించారుఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు కొండేజ్ నవీన్ స్వామి గురుస్వామి బొడ్డు యాదయ్య స్వామి, సాగర్ లింగస్వామి స్వామి శ్రీధర్ స్వామి, పోలేవెంకన్న స్వామి, సైదులు స్వామి, తదితరులు సాములు పాల్గొన్నారు.

# దర్గా హజ్రత్ జమాలే బహార్ గంధం ఊరేగింపు

## ముఖ్య అతిథిగా పాల్గొన్న సజ్జాదే నశిన్ సిరాజ్ పాషా

**భువనగిరి,నవంబర్ 5**

(ప్రజాజ్యోతి)తేది 5/11/2025 బుధవారం రోజున భువనగిరి పట్టణంలోని స్థానిక ఖాజిమహేల్లా లో దర్గా ఆవరణలో గల దర్గా హజరత్ జమాలుల్ బహార్ ఉర్సు ఉత్సవాల సందర్భంగా దర్గా ముతవల్లి సజ్జాదే నశిన్ సిరాజ్ పాషా అధ్యక్షతన గంధం ఊరేగింపు నిర్వహించడం జరిగింది.పట్టణంలోని గంజ్ మజీద్ నుండి గంధం ఊరేగింపు కల్మే షరీఫ్ నాతే షరీఫ్,ధార్మిక పాఠాలుపటిస్తూ హైదరాబాద్ మర్ఫా డప్పు వాయిద్యాలతో మరియు పకీరుల విన్యా సాలతో గ్రంధం ఊరేగింపు ప్రారంభమై అంబేద్కర్ చౌరస్తా,ప్రిన్స్ హొటల్ చౌరస్తా,జగదేవపూర్ చౌరస్తా, హైదరాబాద్ చౌరస్తా, మీదుగా జలీల్ పుర,సమద్ చౌరస్తా నుండి ఖాజీ మహేల్లా ఆవరణలో గల దర్గా వరకు కొనసాగింది.దర్గాలోచాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు జరిపి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అఫ్జల్ బియా బాని సదర్ ఖాజి ఫాజిల్ వక్ఫ్ ప్రొటెక్షన్ కమెటీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ అహ్మద్ భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# చెరువులో చేప పిల్లలు విడుదల చేసిన ఏనుగు రఘుమారెడ్డి

**చిట్యాల నవంబర్ 05 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

నల్గొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గ చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామంలో మత్స్య కార్మిక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన 72 వేల ఉచిత చేప పిల్లలను జిల్లా మత్స్య సహకార శాఖ ఏడి రాజారామ్ సూపర్డెంటెండ్ వీరమల్ల శ్రీనివాస్ తో కలిసి చేప పిల్లలను చెరువులోకి విడుదల చేసిన వెలిమినేడు సింగల్ విండో చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మత్స్య కార్మికుల సంక్షేమం కోసం ఆర్థిక అభివృద్ధి పురోగతిపై ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేయడం జరిగింది స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం పిలాయపల్లి కాల్వ ద్వారా చెరువులను నింపడం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆయనకు మత్స్య కార్మికుల తరపున ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బుంగపట్ల తిమ్మయ్య, నూతి తిరుమలేష్, బైరగోని బిక్షం, నూతి



వెంకటేష్, మోర సత్యం, మోర సత్తయ్య, నూతి సతీష్, నూతి కృష్ణయ్య, నుతి యాదయ్య, దేశ గోని గోపాలస్వామి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా జూనియర్ కబడ్డీ బాలబాలికల జట్ల ఎంపిక

**హాలియా,నవంబర్5(ప్రజా జ్యోతి) :**

70వ జూనియర్ కబడ్డీ బాల బాలికల జట్టను జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు భూలోకరావు కర్తయ్యలు బుధవారం మదారి గూడెం గ్రామంలోఎంపిక చేసి క్యాంపు కు పంపినారు.ఈ క్యాంపులకు కోచ్ లు తూళ్ల ఉదయరాజు,షేక్ అన్వర్ లు ఆర్గనైజర్ లు గా సత్యనారాయణ, ఆవుల చంద్రశేఖర్ లు వ్యవహరించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ.సాయి ప్రశాంత్ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ మాచర్ల ఏడుకొండలు



మాట్లాడుతూ బాల బాలికలు క్రీడల్లో నైపుణ్యత కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.క్రీడలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని అన్నారు.కార్యక్రమంలో కార్యదర్శి డొమ్నిక్,నిరంజన్,అమీర్ అలీ,షహీద్,ఎల్లయ్య,రాంబాబు, రమేష్,లెనిన్,తస్లీం ,సైదులు, శ్రీను, నరేష్,రవి,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక పౌర్ణమి... భక్తులతో కిటకిటలాడిన శైవ క్షేత్రాలు





**హాలియా,నవంబర్5(ప్రజా జ్యోతి)**

కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం శివాలయాలన్నీ భక్తులతో పొట్టెత్తాయి.శివనామ స్మరణతో ఆలయాలు మార్మోగాయి.మండలంలోని పురాతన దేవాలయమైన శ్రీ స్వయంభు సోమేశ్వర దేవాలయం పేరూరు హాలియా శివాలయాల్లో తెల్లవారుజాము నుంచే మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని దీపాలు వెలిగించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయాల్లో కార్తీక దీపారాధన కార్యక్రమం సాయంత్రం ఘనంగా జరిగింది.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భగవంతున్ని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా హాలియా పట్టణంలోని శివాలయంలో కార్తీక దీపారాధన సామూహిక అభిషేక కార్యక్రమాలు వినోద్ శర్మ,ఫణి శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం అభివృద్ధి కమిటీ అధ్యక్షులు చేరుపల్లి ముత్యాలు,ఉపాధ్యక్షులు బందిలి సైదులు,గౌరవ అధ్యక్షులు అంకి శెట్టి రమేష్,పిల్లి తిరుపతయ్య, కాకునూరి నారాయణ గౌడ్,పల్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి,తన్నీరు పుల్లయ్య,మాధవరం నరేందర్ రావు,పాపారావు,బాల కొండయ్య, గద్దె నాగరాజు,శివ స్వాములు, ఆంజనేయ స్వాములు, వ్యాపారస్తులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా ఘనంగా కార్తీక పౌర్ణమి ఉత్సవాలు





## తెల్లవారుజాము నుంచే మహిళలు కార్తీక దీపాలతో పూజలు

## గుడి గుట్ట సత్యనారాయణ స్వామి దేవాలయంలో సామూహిక వ్రతాలు

## రాచకొండలో రాజుల గుట్టపై అఖండ ట్రస్ట్ దీపారాధన

## చిల్లాపురం రామస్వామి గుట్టపై ఒక్కరోజు జాతర





**సంస్థాన్ నారాయణపురం,**

నవంబర్ 05, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల వ్యాప్తంగా బుధవారం కార్తీక పౌర్ణమి ఉత్సవాలు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. బుధవారం తెల్లవారుజాము నుంచే అన్ని దేవాలయాల వద్ద తులసి కోటల వద్ద మహిళలు పెద్ద ఎత్తున పిండితో చేసిన దీపాలను వెలిగించి పూజలు నిర్వహించారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని రామలింగేశ్వర స్వామి దేవాలయం లో భక్తుల పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. మహమ్మదాబాద్ గుడి గుట్ట పైనున్న సత్యనారాయణ స్వామి దేవాలయం లో భక్తులు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు. రాచకొండ లోని శివలింగం, రామాలయం, లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం వద్ద మహిళలు పూజలు నిర్వహించి దర్శనం చేసుకున్నారు. అలాగే రాచకొండలోని అలనాటి రాజులు నివాసం ఉన్నా గుట్టపై నున్న ఎత్తైన రాతి బండపై అఖండ ట్రస్ట్ ఆధ్వర్యంలో అఖండ జ్యోతి దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. చిల్లాపురం గ్రామంలో రామస్వామి గుట్టపై వెలసిన శివాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ఒక్కరోజు జాతర ఘనంగా జరిగింది. వందల సంవత్సరాలుగా ఇక్కడ గుట్టపై ఒకే ఒక్క రోజు జాతరను నిర్వహించి ప్రజల తమ మొక్కులను తీర్చుకుంటారు. ప్రత్యేకంగా గిరిజనులు అధిక సంఖ్యలో జాతరలో పాల్గొనడం విశేషం. ఉదయం తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు భక్తులు వేలాదిగా తరలివచ్చి పూజలు నిర్వహించి వెళ్లిపోవడం ఇక్కడ ఆనవాయితీగా వస్తున్నది. సర్వేల్, గుజ్జ, పుట్టపాక, జనగాం, వావిళ్ళపల్లి, గుడిమల్కాపురం గ్రామాలలోని దేవాలయాలలో ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.





# కార్తీకమాసంలో ప్రత్యేక శివాభిషేకాలు



**మల్లేపల్లి,నవంబర్ 05,(ప్రజాజ్యోతి):**

మల్లేపల్లి పట్టణ కేంద్రంలో ఉన్న సీతారామచంద్రమౌళీశ్వర అయ్యప్ప స్వామి దేవాలయంలో కార్తీకమాసం సందర్భంగా ప్రత్యేక శివాభిషేక కార్యక్రమం నిర్వహించారు. ఆలయ పురోహితుల నేతృత్వంలో శివలింగానికి పాల, నెయ్యి, పుష్పాలతో అభిషేకాలు చేయగా భక్తులు శివనామస్మరణతో పాల్గొన్నారు. భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణంలో హారతులు, వేద మంత్రోచ్చరణలతో వాతావరణం భక్తిశ్రద్ధలతో నిండిపోయింది. కార్తీకమాసంలో శివారాధన చేయడం వల్ల శాంతి, ఆరోగ్యం, ఐశ్వర్యం లభిస్తాయని పురోహితులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోఆలయ కమిటీ చైర్మన్ నాయిని మాధవరెడ్డి, నీలా లక్ష్మయ్య, బూడిద మల్లేష్ యాదవ్,పూజారులు బాల గణపతి శర్మ, బాలసదాశివశర్మ, జయప్రకాష్ శర్మ, బాల శివప్రసాద్ శర్మ తో పాటు భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# టేకులసోమారంలో చెరువుకు, కట్టమైసమ్మకు పూజలు



**వలిగొండ నవంబర్ 05(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

మండలంలోని బునాదిగాని కాలువ ద్వారా టేకులసోమారంలో నల్లచెరువు నిండి అలుగుపోస్తున్న సందర్భముగా రైతుల శ్రేయస్సు కోసం ఆ గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త, కాంగ్రెస్ నాయకులు చేగూరీ మల్లేశం ఆధ్వర్యంలో కాలువ నుండి చెరువు వరకు కాలువ ఏర్పాటుచేసిన సందర్భముగా చెరువు నిండి అలుగుపోస్తున్న సందర్భముగా ఆయన రైతులతో కలిసి చేరువులోనీ నీరుకు పులుచల్లి హారతులు ఇచ్చి కట్ట మైసమ్మ తల్లికి పూజలు నిర్వహించారు. అనంతరం మల్లేశంను రైతులు శాలువతో పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, పార్టీ కార్యకర్తలు, మల్లేషన్న యువ సేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం.... పుణ్యకార్యం...

అనంతగిరి, నవంబర్ 05 (ప్రజాజ్యోతి)బీ

మండల కేంద్రంలో తెలంగాణ శబరిమలగా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి సూచనలతో దీక్షాధారణ స్వాములకు నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ ముప్పైయ్యవ (30) రోజు కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని సుమారుగా 500 మందికి పైగా స్వాములు బిక్ష స్వీకరించినారని ఆలయ చైర్మన్ కొండపల్లి వాసు గురు స్వామి అన్నారు. బుధవారం రోజు దాతలుగా మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు,నిర్మల దంపతులు,అద్వైత్ సాయి,సాధు బ్రహ్మానందం వ్యవహరించినారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సాధు బ్రహ్మానందం,విశ్వనాధ



–రీ,నరసింహారావు,ఐ.వెంకటేశ్వర్లు,స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# ఆలయాల్లో కార్తీక పూర్ణిమ శోభ

## పోటెత్తిన భక్తులు

## దైవ నామస్మరణతో

## మారుమ్రోగిన దేవాలయాలు

మిర్యాలగూడ, నవంబర్ 05,( ప్రజాజ్యోతి ):

హరి హరులకు ఎంతో ప్రీతి కరమైన కార్తీక పౌర్ణమి వేడుకలు మిర్యాలగూడ నియోజకవర్గం లో బుధవారం ఘనంగా జరిగాయి.కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని మిర్యాలగూడ







నియోజకవర్గంలోని శివ, వైష్టవ ఆలయాలన్ని భక్తులతోకిటకిట లాడాయి .ఆలయ పరిసరాలన్నీ హరి హరుల నామస్మరణ లతో మారుమ్రోగాయి . వేకువ జాము నుంచే భక్తులు సమీప నదుల్లో పుణ్య స్ధానాలు ఆచరించి ఆలయాలకు చేరుకొని కార్తిక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేపట్టారు.స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు భక్తులు క్యూ కట్టారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారికి పలు అభిషేకాలు నిర్వహించారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీలు,అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.ప్రముఖ ఆలయాలకు నెలవైన సంగమ క్షేత్రమైన వాడపల్లి లోని మీనాక్షి అగేస్త్యేశ్వరస్వామి ఆలయం,అడవిదేవులపల్లి సమీపంలోని కృష్ణ తీరాన ఉన్న బౌద్ధమగుళ్ల పంచాయతన ఆలయాలు కార్తీక శోభ సంతరించుకున్నాయి. వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున చేరుకున్న భక్తులు ఆలయ పరిసరాలలో పెద్ద ఎత్తున దీపారాధనలు చేశారు. అనంతరం గర్భాలయంలోని స్వామివారల మూల విరాట్ ను దర్శించుకుని పూజలు చేశారు. సాయంత్రం సమయంలో దేవాలయాలలో కార్తీకదీపాలు వెలిగించి, జ్వాలాతోరణం ఏర్పాటు చేశారు. స్వామివారి ఉత్సవమూర్తులను ఊరేగిస్తూ జ్వాల తోరణం కింది నుండి భక్తులు దైవ నామస్మరణ చేస్తూ నడిచారు. కార్తీక పౌర్ణమి శుభవేళ అన్ని గ్రామాలలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది.

# బిసి బిడ్డ కోసం... ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ తరలిన బీసీ శ్రేణులు

## నవీన్ యాదవ్ కు మద్దతుగా వేలాదిగా తరలిన యాదవులు

మిర్యాలగూడ, నవంబర్ 05,( ప్రజాజ్యోతి ): జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ బరిలో ఉన్న బీసీ బిడ్డ నవీన్ యాదవ్ గెలుపును ఆకాంక్షిస్తూ బుధవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ఆధ్వర్యంలో యాదవ సంఘం నాయకులు,కార్యకర్తలు వేలాదిగా హైదరాబాద్ తరలి వెళ్లారు. నియోజకవర్గంలోని పలు గ్రామాలనుండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్దకు పెద్ద ఎత్తున చేరుకున్న యాదవ కుల శ్రేణులు సాంప్రదాయ జంగమదేవర వేషాలు వేసి, బేరీలు మోగిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సుమారు 100 వాహనాలలో 1500 మంది యాదవ సంఘం నాయకులు కార్యకర్తలు హైదరాబాద్ తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. దానిలో భాగంగానే జూబ్లీహిల్స్ పై ఎలక్షన్లలో యాదవ సామాజిక వర్గానికి చెందిన నవీన్ యాదవ్ కు టికెట్ కేటాయించి బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న వైఖరిని చాటారన్నారు. నవీన్ యాదవ్ కు మద్దతుగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలో ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాయం ఉపేందర్ రెడ్డి, గుండు నరేందర్ గౌడ్, పగిడి రామలింగయ్య యాదవ్, మాజీ కౌన్సిలర్లు చల్ల నాగమ్మ,పొదిల వెంకన్న, కట్టబోయిన రామలింగయ్య యాదవ్, పుట్టపాక శ్రీనివాస్, కంచు గట్ల లింగయ్య, జంగా లక్ష్మణ్ యాదవ్, చిలకల మురళి, గాలం వెంకన్న,సంద్రల వెంకన్న, కట్టెబోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు.





# రైల్వే క్రాసింగ్ దాటితే శిక్షార్హులు అవుతారు.

## ఆర్పీఎఫ్ ఎస్ ఐ కిష్టయ్య





బీబీనగర్,నవంబర్ 5 (ప్రజాజ్యోతి)

రైల్వే ఎస్ ఐ కిష్టయ్య ఆధ్వర్యంలో బిబినగర్ యార్డ్‌లోని ఎల్.సి.గేట్ నెం.23 వద్ద రైల్వే క్రాసింగ్ దాటే వాహనదారులకు అవగాహన కార్యక్రమం ఆర్‌పీఎఫ్ భువనగిరి వారి ఆధ్వర్యంలో కె.చంద్రకళ, ఏ ఎస్ ఐ,ఆర్‌పీఎఫ్ భువనగిరి,సిబ్బంది ఎ.వెంకటేశం హెచ్‌సీ-408 బిబినగర్ యార్డ్‌లోని లెవెల్ క్రాసింగ్ గేట్ నెం.23/%ు% వద్ద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు.సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ,ద్విచక్ర వాహనదారులను గేటు మూసివేయ బడినప్పుడు రైల్వే లెవల్ క్రాసింగ్ దాటవద్దని,ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తపడాలని, అన్నారు.అలా రైల్వే క్రాసింగ్ దాటేటప్పుడు ఆకస్మాత్తుగా పట్టాల పైకి ట్రైన్ రావడం తో మి విలువైన ప్రాణాలు కోల్పోవలసి వస్తుందని అన్నారు.వాహన దారులు ప్రజలు,రవాణా నియ మాలను కచ్చితంగా పాటించాలని తెలిపారు.అలాగే,ఈ నియమాలను ఉల్లంఘించే వారు రైల్వే చట్టం ప్రకారం శిక్షార్హులవుతారని అన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిది పేదలకు వరం.

నాగారం నవంబర్ 05 ప్రజా జ్యోతి.

ముఖ్యమంత్రి సహాయనిది పేదలకు వరం లాంటిది అని జిల్లా కాంగ్రెస్ నాయకులు జాజుల వీరయ్య అన్నారు. బుధవారం రాష్ట్ర రోడ్లు, భవనాల మరియు సినిమాటోగ్రాఫీ మంత్రి వర్యులు తెలంగాణ వెంకన్న అలియాస్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారి సహకారం తో నాగారం మండల డి. కొత్తపల్లి గ్రామానికి చెందిన వంగూరి మల్లయ్య గారి కుమార్తె వంగూరి మనీషా కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 25000 సిఎమ్ఆర్ఎఫ్ చెక్కును అందజేసి మాట్లాడుతూనిరుపేదలు, అత్యవసర వైద్యం కొరకు ఇబ్బంది పడే వారికి అన్ని సమయాల్లో ఆపద కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అని అన్నారు.



# ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

వలిగొండ నవంబర్ 05(ప్రజాజ్యోతి ప్రతినిధి)



మండలంలోని వివిధ గ్రామాలలోని శివాలయాలలో కార్తీక పౌర్ణమి వేడుకలు గణంగా నిర్వహించారు. మండలంలోని సంగెం సమీపంలోని భీమలింగం వద్ద మూసి వాగులో మధ్యన ఉన్న శివలింగానికి అభిషేకాలతో భక్తులు అధికంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భువనగిరి డీసీపీ ఆక్షాంశ యాదవ్ పాల్గొని శివయ్యకు అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేపట్టారు. భక్తులు కార్తీక దీపాలు వెలిగించి మూసి వాగులో వదిలారు. భక్తులకు నోముల సబిత జంగారెడ్డి సౌజన్యంతో అన్నదానం ఏర్పాటు చేశారు. మండలకేంద్రంలో శ్రీ త్రిశక్తి ఆలయంలో హెూమంతోపాటు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణంతో పాటు పార్వతి సమేత ఇష్టకామేశ్వర స్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై యుగంధర్, బాతరాజు బాల్ నరసింహ, కీసర రాం రెడ్డి, కాసుల కృష్ణ, వరకుప్పల మల్లేశం, సురకంటి మురళీధర్ రెడ్డి, కీసర మల్లారెడ్డి, ఉందాడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వర్ధమాన్ కోటలో సహస్ర దీపోత్సవం

## బ్రహ్మంగారి ఆలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు



నాగారం నవంబర్ 05 ప్రజా జ్యోతి.

వర్ధమానుకోట గ్రామంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. శివునికి ప్రీతికరమైన కార్తీక మాసం లోని విశేషమైన పౌర్ణమి సందర్భంగా బుధవారం ఆలయంలో సహస్ర దీపోత్సవం నిర్వహించారు. దశాబ్ద కాలంగా ప్రతి ఏటా ఆలయంలో వైభవంగా కార్తీక దీపోత్సవాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు, భక్తులు విశేష సంఖ్యలో ఆలయానికి విచ్చేశారు. భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, వేయి దీపాలు వెలిగించారు. దీపాల కాంతులతో ఆలయం దేదీప్యమానంగా కళకళలాడింది. ఆలయ అర్చకులు శ్రీ బొల్లోజు. బ్రహ్మచారి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం గ్రామానికి చెందిన అనుముల. శివనాగప్రసాద్ ఆలయానికి సమర్పించిన పులి హెూర ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, యువకులు పాల్గొని ,స్వచ్ఛంద సేవలు అందించారు.

# చేయి చేయి కలిపి..ఒక్కటిగా కదిలి రోడ్డు బాగుచేసుకున్నారు

## స్వచ్ఛందంగా రహదారి గుంతలు పూడ్చిన రైతులు

మిర్యాలగూడ, నవంబర్ 05,( ప్రజాజ్యోతి ) :



ఎవరో వస్తారు...ఏమో చేస్తారు అని ఎదురు చూడకుండా తాము నిత్యం ప్రయాణం చేసే రహదారి వర్షాల కారణంగా గుంతల మయంగామారడంతో గుంతలు పూడ్చుడంకోసం గుంపుగా చేయి చేయి కలిపి ముందుకు వచ్చారు మాడ్గులపల్లి మండలం



ఇస్కబావిగూడెం గ్రామ రైతులు. గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తంగేళ్ల సీతారాంరెడ్డి నేతృత్వంలో గుంపుగా ఏర్పడిన రైతులు స్వచ్ఛందంగా గుంతలు పూడ్చి వేసి తమకు తామే సాటి అని చాటి చెప్పారు. వేములపల్లి మండల కేంద్రంలోని నాగార్జున సాగర్ ఎడమ కాలువ కట్టపై నుండి వేములపల్లి మండలం ఎన్ ఎస్ పి క్యాంపు-దుర్గనగర్, తిమ్మారెడ్డిగూడెం, తో పాటు మాడ్గులపల్లి మండలం ఇస్కబావిగూడెం, తోపుచర్ల, సిత్యతండా, పుచ్చకాయల గూడెం, గణపతివారిగూడెం, దేవతలబావిగూడెం, బొమ్మకల్లు, భీమనపల్లి, కల్వలపాలెం, పాములపాడు, పోరెడ్డిగూడెం,చిరుమర్తి, ఆగా మోత్కూర్, చిన్నగూడెం, తదితర గ్రామాలకు చెందిన ప్రజలు నిత్యం వివిధ పనుల కోసం మిర్యాలగూడ పట్టణానికి రావడానికి దగ్గరగా ఉన్నటువంటి నాగార్జునసాగర్ ఎడమ కాలువ బ్రిడ్జి నుండి %ూ%-14 ఎత్తిపోతల పథకం ముందు నుండి ఈ దారి వెంట రాకపోకలు సాగిస్తుంటారు . ఇటీవల కురిసిన వర్షాల కారణంగా నాగార్జునసాగర్ ఎడమ కాలువ కట్టపై అద్దంకి- నార్కట్ పల్లి జాతీయ రహదారి నుంచి ఎల్ 14 ఎత్తిపోతల పథకం వరకుభారీ గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారి రైతులకు తీవ్ర అసౌకర్యంగాతయారైంది. అధ్వాన స్థితిలో ఉన్న నాగార్జునసాగర్ ఎడమ కాలువ కట్టపై రహదారిని చూసిచలించిన సీతారాం రెడ్డి గ్రామానికి చెందిన రైతులను సమీకరించి స్వంత ఖర్చులతో ట్రాక్టర్ లతో మట్టిని తెచ్చి గుంటలలోపోసి డోజర్ తో చదును చేయించి గుంతలమయమైన రహదారిని చక్కగా మార్చి వేశారు . ఇస్కబావిగూడెం గ్రామ రైతుల ఐక్యమత్యాన్ని, సేవాణిరతిని వేములపల్లి తాజా మాజీ సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్, ఎల్-14 లిఫ్ట్ చైర్మన్ అమిరెడ్డి శేఖర్ రెడ్డి తోపాటు పలువురు అభినందించారు.

# భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేయాలి- టెంపుల్ ఈవో.



యాదగిరిగుట్ట, నవంబర్ 05(ప్రజా జ్యోతి):

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని టెంపుల్ ఈవో ఐఏఎస్ అధికారి రవి క్రింది స్థాయి అధికారులు ఆదేశించారు. కార్తీక పౌర్ణమి సందర్భముగా సత్యనారాయణ స్వామి వ్రత మండపాన్ని ఈవో పరిశీలించారు. ఏర్పాట్లపై ఆరా తీశారు. సత్యనారాయణ స్వామి వ్రతాల నిర్వహణ తీరు ఎప్పటికప్పుడు పరిశీలించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అధికారులకు సూచన చేశారు.



# కార్తీక పౌర్ణమి సందర్భంగా సత్య సాయి వ్రతాలు



గుండాల నవంబర్ 05 ( ప్రజా జ్యోతి):

గుండాల మండలంలోని వివిధ గ్రామాలతో పాటు మండల కేంద్రంలో శ్రీ కాశి అన్నపూర్ణేశ్వర ఆలయం శిరిడి సాయిబాబా ఆలయంలో భక్తులు ఉదయం నుండి పూజా కార్యక్రమం నిర్వహించారు అర్చనలు ప్రత్యేక పూజలు తోపాటు షిరిడి సాయిబాబా ఆలయంలో సామూహిక సత్యసాయి వ్రతాలు వేద పండితులు శ్రీనివాస్ శర్మ వేద మంత్రోత్సవాలతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి మధ్యాహ్న హారతులలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు అనంతరం సాయిబాబా ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

# గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

## – సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డబ్బికార్ మల్లేష్

**మిర్యాలగూడ, నవంబర్ 05,( ప్రజాజ్యోతి ):**



గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనలలో గ్రామపంచాయతీ కార్మికులు కీలకంగా వ్యవహరిస్తున్నారన్నారు. వారితో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని వారికి కనీస సౌకర్యాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. శ్రమకు తగ్గ వేతనాలు అందించాలని కోరారు. కార్మికుల హక్కుల కోసం బలమైన ఉద్యమాలు చేయాలనిపిలుపునిచ్చారు. కార్మికుల హక్కులను కాలరాసేందుకు పాలకులు కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి రోజంతా కార్మికులతో పని చేయించుకుంటున్నారని ఆరోపించారు. ఎనిమిది గంటల పని విధానాలు అమలుచేయాలనన్నారు. కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐవర్తింపజేయాలని, పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రమాదం జరిగినప్పుడు ఆ కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు.కార్మికులు ఐక్యంగా ఉండి ఉద్యమాలతో సంఘాన్ని బలోపేతం చేయాలని కోరారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు జిల్లా సైదులు,మంద అనుకు, బుచ్చయ్య, శ్రీనివాస్ రెడ్డి, దుర్గయ్య, నిమ్మలకోటి సైదులు,రవి, కోటయ్య, శ్రీను, మంద ఏసు, సైదులు,శివ, వీరయ్య, వెంకయ్య, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట పుణ్యక్షేత్ర పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది- మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్.

**యాదగిరిగుట్ట, నవంబర్05(ప్రజా జ్యోతి)**

:యాదాద్రి భువనగిరి జిల్లా ం యాదగిరిగుట్ట లో కొనసాగుతున్న అవినీతి పాలన నుంచి మీకు మీరే కాపాడుకోవాలని భగవంతుని కోరుతూ బిజెపి ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం నుంచి సింహద్వారం వరకు 11 జ్యోతులతో పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ పార్లమెంట్ సభ్యులు డా. బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ..శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి పవిత్ర యాదాద్రి ఆలయంలో ఇటీవల బయటపడుతున్న అవినీతి, అక్రమ వ్యవహారాలు భక్తుల హృదయాలను కలచివేస్తున్నాయ అన్నారు. దేవాలయ సంప్రదాయాలకు విరుద్ధంగా జరుగుతున్న ప్రక్రియలను ఇట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించేది లేదన్నారు. ఈ అవకతవకలు వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఆలయాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించవద్దని ప్రభుత్వం, ఎండోమెంట్స్ శాఖకు కఠినంగా హెచ్చరించారు . దేవాలయ పాలన పరిపాలన గాలికి వదిలేసి ఈవో, డీఈవో, ఏఈవో స్థాయి అధికారులు నిబంధనలకు విరుద్ధంగా స్వామి వారిని విదేశాలకు తీసుకెళ్లి ప్రైవేటు కార్యక్రమాలను నిర్వహించడం, ప్రచారం పేరుతో నెలలు నెలలుగా



విదేశాలలో ఉండటాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. ఆగమ శాస్త్రానికి విరుద్ధంగా అర్చకులు అలా విదేశాలకు వెళ్లడం ఏమిటని బూర నర్సయ్య గౌడ్ ప్రశ్నించారు. గతంలో దేవాలయ ఉద్యోగస్తులు మీద ఎన్నో అవినీతి ఆరోపణలు వచ్చినా ప్రభుత్వం నిమ్మకి నీరెత్తినట్టుగా వ్యవహరిస్తుందని ఆయన ఆరోపించారు. మొన్నటికి మొన్న ఓ అధికారి లంచంతో పట్టుబడటం ఈ దేవస్థాన అధికారుల అవినీతికి నిదర్శనం ఉన్నారు. రాష్ట్రంలో ఐఏఎస్ లేరా ఎందుకు పూర్తిస్థాయి ఈఓ ను ఇక్కడ నియమించలేకపోతున్నాని ఆగ్రహం వ్యక్తం చేశారు. పర్యవేక్షణ లేకపోవడంతో అవినీతికి హద్దే లేకుండా పోయింద ని పేర్కొన్నారు. దేవాలయాల పవిత్రతను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసే చర్యలను తక్షణమే నిలిపివేయాలన్నారు. యాదాద్రి ఆలయ పరిరక్షణ కోసం మా పోరాటం కొనసాగుతుందన్నారు. జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ ,మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి లు కాదురా అచ్చయ్య ,చందా మహేందర్ ,యాదిరెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, కార్యదర్శిలు కమిటీ కారి కృష్ణ, కొక్కొండ లక్ష్మీనారాయణ ,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పక్కిర్ రాజేందర్ రెడ్డి ,స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ ,పట్టణ అధ్యక్షులు కర్ర ప్రవీణ్ , మండల అధ్యక్షులు మహేశ్వరి సత్యం ,జిల్లా కౌన్సిల్ మెంబర్లు చంద్రమౌళి ,మహేష్ ,పట్టణ ప్రధాన కార్యదర్శి నరేష్ ,పట్టణ కార్యదర్శి పలుగుల సురేష్ , దొమ్మాట ప్రభాకర్, ఆవుల సత్యనారాయణ,సీనియర్ నాయకులు బోనగిరి శ్యాంసుందర్ ,తాళ్ల భాస్కర్ రెడ్డి ,రంగసత్యం ,మల్లేష్ గౌడ్ ,లంకలపల్లి శ్రీను ,కర్రె లక్ష్మయ్య , బెలిదే అశోక్,బండి మహేష్ ,బోడో బుచ్చిబాబు ,దొమ్మట నరేష్ ,సుధా గాని శివ ,విజయ్ ,వంశీ ,శ్రీశైలం ,నారాయణ , రమేష్ , లక్ష్మయ్య,బూడిద నవీన్ భరత్ అజయ్ , దేవా రాజిరెడ్డి దేవర స్వామి ,కర్రే శ్యామ్ ,కొన్నె ప్రశాంత్, మహేష్, నరేష్. మండల , పట్టణ నాయకులు ఈ డిమాండ్‌తో బీజేపీ శ్రేణులు భక్తులతో కలిసి భజన కార్యక్రమం మరియు పాదయాత్ర నిర్వహించారు.



# ఘనంగా కార్తీక పౌర్ణమి





**చింతలపాలెం నవంబర్ 5 (ప్రజా జ్యోతి)**

: చింతలపాలెం మండల కేంద్రంలో వేంచేసి ఉన్న శ్రీ ఉమామహేశ్వర ఆంజనేయస్వామి దేవాలయంలో కార్తీక మాసంలో అత్యంత పవిత్రమైన కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తి భావంతో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో దేవాలయానికి తరలివచ్చి స్వామివారి దర్శనానికి తరలివచ్చారు. మహిళలు కార్తీక దీపాలు వెలిగించి, శివలింగానికి అభిషేకాలు జరిపి ప్రధానార్చకులు నల్ల మహేష్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం ప్రాధాన్యతను పురస్కరించుకుని భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ అంబటి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కార్తీక మాసంలో దీపదానం, శివనామస్మరణ వల్ల ఆధ్యాత్మిక శాంతి కలుగుతుందని పేర్కొన్నారు. అయ్యప్ప గురుస్వాములు, మాలాధారణ భక్తులు, గ్రామస్తులు, మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పౌర్ణమి రాత్రి వెలుగుల్లో దేవాలయ పరిసరాలు భక్తిరసపారవశ్యంతో కళకళలాడాయి.

# నాంపల్లిలో శివ నామస్మరణతో మార్మోగిన ఆలయాలు

నాంపల్లి,నవంబర్,05(ప్రజా జ్యోతి): ఏడాదిలో వచ్చే అన్ని మాసాలలో అతి పవిత్రమైన మాసం కార్తీకమాసం పురస్కరించుకొని బుధవారం నాంపల్లి మండల కేంద్రంలోని శివాలయం, శ్రీ సీతారామాంజనేయ స్వామి, వేణుగోపాల స్వామి ఆలయాలలో భక్తులు తెల్లవారుజాము నుంచి ఉపవాస దీక్షలు, భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు, నెయ్యి, పాలు, రుద్రాభిషేకాలు, దీపారాధనలు చేసి, స్వామివారిని దర్శించుకున్నారు. మహిళలు దీపాలు వెలిగించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ అయ్యప్ప స్వాములు, భక్తులతో శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. కార్తీక మాసంలో శివారాధన చేయడంతో శాంతి,సౌఖ్యం, ఆరోగ్యం, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని పురోహితులు తెలిపారు.



# నేడు వీర్లపాలెం ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా బంద్ -ఏ ఇ అబ్దుల్లా హబీబ్



దామరచర్ల, నవంబర్ 05,( ప్రజాజ్యోతి ):

దామరచర్ల మండల సబ్ స్టేషన్ పరిధిలోని వీర్లపాలెం ఫీడర్ కింద గురువారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని మండల విద్యుత్ శాఖ ఏఈ అబ్దుల్లా హబీబ్ తెలిపారు. ఆ ఫీడర్ పరిధిలోని లైన్ షిఫ్టింగ్, తదితర మరమ్మత్తుల పనులు చేపట్టాల్సి ఉన్నందున విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని గృహ వాణిజ్య పరిశ్రమల వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

# విద్యార్థుల కు గొడుగులు పంపిణీ

### తెలంగాణా మలిదశ ఉద్యమ నేత ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకులు

### యార శ్రీను, లలిత



నల్గొండ రూరల్ నవంబర్ 05 (ప్రజా జ్యోతి)

మొంథా తుఫాన్ దాటికి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇటు ప్రజలు నానా ఇబ్బందులు కు గురవుతున్నారు. భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంలో ప్రభుత్వ బడులకు వెళ్లే పిల్లలు చాలా ఇబ్బందులు పడుతున్నారని అని మలిదశ తెలంగాణా ఉద్యమ నేత యార శ్రీను అన్నారు. చందంపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాలలో 50 మంది విద్యార్థిని విద్యార్థుల కు మలిదశ తెలంగాణా ఉద్యమ నేత ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకులు యార శ్రీను, లలిత కు పుత్రుడు జన్మించిన శుభ సందర్భంలో అదే విదంగా ఈ సంవత్సరంలో వర్షాలు అధికంగా కురుస్తుండడంలో పిల్లలు పాఠశాల కు వెళ్ళిరావడానికి వర్షం లో తడుస్తూ ఇబ్బందులను గుర్తించి గొడుగులను (ఛత్రములు) ఉచితముగ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రాథనోపా ద్యయులు కనుకుంట్ల నావిన్ రెడ్డి , వి బాలాజీ, ఆదిత్య, శ్రీహరి, మరియు తల్లి దండ్రులు, అంగన్వాడీ టీచర్ రమణ గ్రామ పెద్దలు వెంకన్న, సురేష్,గుత్తి, క్రాంతి, మాల్సుర్, కార్తీక్ పాల్గొన్నారు.

### హరీష్ రావును పరామర్శించిన రాజపేట నాయకులు

రాజాపేట, నవంబర్ 5, (ప్రజా జ్యోతి) రాజపేట మండల టిఆర్ఎస్ నాయకులు బుధవారం మాజీ మంత్రి హరీష్ రావు ను పరామర్శించారు. అతని తండ్రి చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, జలసాధన సమితి కన్వీనర్ ఎర్రకోకుల జస్వంత్ తదితరులున్నారు.



# రాజపేట గురుకుల పాఠశాల లో పదకొండవ జోనల్ స్థాయి క్రీడలకు ముస్తాబు.






## 13 విద్యాసంస్థల నుండి 1105 క్రీడాకారులు హాజరు....

రాజాపేట, నవంబర్ 5, (ప్రజా జ్యోతి)

నేటి నుండి ప్రారంభమయ్యే జోనల్ స్థాయి క్రీడలకు రాజపేట గురుకులం ముస్తాబు కాగా 13 విద్యాసంస్థల నుండి 1105 మంది విద్యార్థులు తమ ప్రతిభను కనపరచనున్నారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో పదకొండవ జోనల్ స్థాయి క్రీడల(బాలుర)నిర్వహణకు సంబంధించిన సన్నాహక సమావేశం రాజాపేటలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల /కళాశాల లో నిర్వహించారు. ఇట్టి క్రీడలు 6వ, తేదీ నుండి 8వ, తేదీ వరకు జరుగుతాయి. ఈ క్రీడలకు రాజపేట గురుకుల పాఠశాల/ కళాశాల(బాలురు) వేదికగా ఎంపిక చేయబడింది. ఈ పోటీల్లో ఐదవ జోన్ యాదాద్రికి సంబంధించి 13 విద్యాసంస్థలోని 1105 మంది విద్యార్థులు, తొమ్మిది విభాగాలలో అనగా కబడ్డీ, వాలీబాల్,ఫుట్ బాల్, హ్యాండ్ బాల్,బాల్ బ్యాడ్మింటన్, టెన్నికైట్, ఖోఖో,క్యారమ్స్, చెస్, అథ్లెట్ క్రీడల నిర్వహణకు సంబంధించి వివిధ కమిటీలను ఏర్పాటు చేసి ఆ కమిటీ సభ్యులకు విధులను వివరించారు. .ఈ సమావేశంలో జోనల్ ఆఫీసర్ హెచ్.అరుణకుమారి,గురుకుల విద్యాలయ సంస్థ స్పోర్ట్స్ ఆఫీసర్ రుతుమణి,యాదాద్రి భువనగిరి జిల్లా డీసీఓ పి. సుధాకర్, జనగామ జిల్లా డి.సి.ఓ కె.శ్రీనివాస రావు,యాదాద్రి జోనల్ స్పోర్ట్స్ ఇంచార్జ్ జి.శ్రీనివాస్,జనగాం పి.డి ఎ.కిషన్,రాజాపేట పి.డి వై. వెంకటేశ్వర్లు,పి. ఈ. టి. శృతి,యాదాద్రి జిల్లా ప్రిన్సిపల్స్, రాజాపేట పాఠశాల/కళాశాల సిబ్బంది ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ క్రీడల నిర్వహణకు అవకాశం కల్పించిన తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి కృష్ణా ఆదిత్య కి, యాదాద్రి జోనల్ ఆఫీసర్ హెచ్.అరుణ కుమారి, డి సి ఓ పి.సుధాకర్ లు కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులకు వసతులు, పాటల కోసం క్రీడా మైదానాలను పూర్తిగా సంసిద్ధం చేసినట్లు నిర్వాహకులు చెప్పారు.

# రాజాపేట లో ఘనంగా అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు

రాజాపేట, నవంబర్ 5, (ప్రజా జ్యోతి)

భారత దోపిడీ పాలక వర్గాలు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక, బడా కార్పోరేట్,సామ్రాజ్యవాద అనుకూల విధానాలు,దోపిడీ, పిడన,అణిచివేత ల నుండి ప్రజలను మరిన్ని నక్సల్బరీ,శ్రీకాకుళం, గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాలు మాత్రమే విముక్తి చేస్తాయని అఖిల భారత రైతు.కూలీ సంఘం (ఏ ఐ కే ఎం ఎస్)యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య స్పష్టం చేశారు. బుధవారం రాజా పేట, సోమారం, లక్ష్మక్క పల్లి గ్రామాలలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో జరిగిన అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా రేగు శ్రీశైలం,బొమ్మకంటి శ్రీను,గిరిరాజు భిక్షపతి లు జండాలను ఎగురవేశారు. అనంతరం జరిగిన సభలో అడివయ్య మాట్లాడుతూ,గత అయిదు దశాబ్దాలకు పైగా దేశంలో కమ్యూనిస్టు విప్లవ కారులు భూమి, బుక్తీ విముక్తి కోసం ప్రాణాలకు తెగించి,అనేక త్యాగాలు చేస్తూ, రాజ్యం చే తీవ్ర చిత్ర హింసలకు గురయి, జైళ్లలో మగ్గుతూ అనేక అవరోధాలు,ప్రతికూల పరిస్థితులలో కూడా ప్రజలే ప్రాణంగా వీరోచితంగా పోరాడారని చారు మజుందార్, కానుసైన్యాల్ , కొల్లా వెంకయ్య, తరిమెల నాగిరెడ్డి,దేవులపల్లి వెంకటేశ్వరరావు, సత్యనారాయణ సింగ్, పొట్ల రామనర్సయ్య,చంద్ర పుల్లారెడ్డి,నీలం రామచంద్రయ్య, జంపాల చంద్రశేఖర ప్రసాద్ తదితర వేలాది మంది వీరులు రక్తం చిందించారని వీరి త్యాగాల పునాదులపై నిర్మించిన పోరాటాల వల్ల ప్రజలు లక్షల ఎకరాల పంట భూములను స్వాధీనం చేసుకుని అనుభవిస్తున్నారని, నక్సల్బరీ, శ్రీకాకుళం, గోదావరి లోయ ప్రతిఘటన,తదితర పోరాటాలే అన్ని వర్గాల ప్రజల ఈతి బాధలను పరిష్కరిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ కే ఎం ఎస్ రాష్ట్ర అద్యక్షులు మామిడాల భిక్షపతి,సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్,డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, జిల్లా నాయకులు చిర బోయిన కొమురయ్య,మామిడాల బాల మల్లేష్, గుజ్జుల కిష్టారెడ్డి, ఎమ్మ బాలరాజు,దొంతి పుష్ప,దొంతి భిక్షపతి,దయ్యాల సిద్దులు,బొద్దుల మహేందర్,యెర్రగోకుల రంజిత్,మేక ఉపేందర్,జూకంటి చంద్రయ్య,పుప్పాల మల్లయ్య, కోయ బాబు, బండి సిద్దులు,కోజిగా వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



# కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి సంస్మరణ సభలను జయప్రదం చేయండి

## సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ

**నల్లగొండ , నవంబర్ 5 (ప్రజా జ్యోతి )**



భారత విప్లవోద్యమ అగ్ర నాయకులు, ప్రతిఘటన పోరాట నిర్మాత కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభను నవంబర్ 8న నకిరేకల్ పట్టణంలోని కామ్రేడ్ యానాల మల్లారెడ్డి స్మారక భవన్లో, నవంబర్ 9న నల్లగొండ శ్రామిక భవన్ లో నిర్వహిస్తున్నామని, ఈ సభకు విప్లవ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, అఖిల భారత రైతు-కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి పిలుపు నిచ్చారు. శాలిగౌరారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీ రెడ్డి సభ కరపత్రాలు ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...మార్క్సిజం-లెనినిజం మావో ఆలోచన విధానం వెలుగులో పిడిత ప్రజల విముక్తి కొరకు భారత విప్లవోద్యమ నిర్మాణ క్రమంలో కామ్రేడ్స్ చంద్ర పుల్లారెడ్డి, చారు మంజుందర్, సత్యనారాయణ సింగ్, దేవులపల్లి వెంకటేశ్వర్ రావు, తరిమెల నాగిరెడ్డి, కొల్లా వెంకయ్య, బత్తుల వెంకటేశ్వర్ రావు, చాగంటి, పొట్ల రామనర్సయ్య,జేసీఎస్, శ్రీపాద, మారోజు, రంగవల్లి, మధుసూదన్, విక్రమ్, ధర్మన్న, ఎల్లన్న, దొరన్న, బాటన్న,రవన్న, లింగన్న లాంటి అనేకమంది అమరులయ్యారని,నాటి వీర తెలంగాణ సాయుధ పోరాటం మొదలుకొని నక్సల్బరీ, శ్రీకాకుళం,గోదారిలోయ ప్రతిఘటన పోరాటాలకు వారధిగా, నాయకులుగా అన్నిరకాల అండదండలందించి విప్లవాల ఖిల్లాగా పేరుగాంచిన నల్లగొండ జిల్లాలో కామ్రేడ్ యానాల మల్లారెడ్డి, చంద్రారెడ్డి, వక్కవంతుల సూర్యం, మొదలు పలస బిక్షం, బూరుగు అంజన్న, జన్ను సార్, గడ్డం అమృతరెడ్డి, పిడమర్తి వెంకన్న, యానాల వీరారెడ్డి, కాకి లక్ష్మారెడ్డి, అలుగుబెల్లి, నల్లా జగదీశ్, వీసాల గోవింద్, ఏనుగుల మోహన్ లతో పాటు ఊరూరా డజండ్ల కొద్ది అమరులయ్యారని అన్నారు. వీరంతా తమకోసం కాకుండా పేద ప్రజల కోసం పోరాడినారని, దోపిడీ, పీడన, అసమానతలు రద్దుకావాలని కోరుకున్నారని, హిమాలయ ఔన్నత్యాన్ని కప్పుకొని త్యాగాల సాళ్ళలో వేడి నేత్తురునూ చిందించారని, సామ్యవాదా పూదొటలో పరిమళాలు వెదజల్లిన వాళ్ళని అన్నారు. మృత్యువంటే క్రూరమైనదని తెలిసి కూడా పోరాటంలోకి ఊరికి విప్లవ చైతన్యాన్ని ప్రదర్శించినవారని తెలిపారు. సారా వ్యతిరేక పోరాటం, జీతగాండ్ల సమ్మె, కూలీ రెట్ల పెంపుకోసం ప్రజలను కార్యోన్ముకులను చేసినవాళ్లు, భూస్వాములకు, దొరలకు, దోపిడీ దారుల ఆగడాలకు చరమగీతం పాడినోళ్లని, దేశంలో కొనసాగుతున్న అర్ధ వలస-అర్ధ భూస్వామ్య దోపిడీ వ్యవస్థను కూకటి వేళ్ళతో సహ కూల్చివేయకుండా ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలు పరిస్కారం కావని భావించి ప్రజా విముక్తి కై పోరాడిన సీపీరెడ్డితో పాటు వేలాది మంది అమరులైన వారిని స్మరించు కోవడంలో భాగంగా నవంబర్ 8న నకిరేకల్ లో, నవంబర్ 9న నల్లగొండ లో సభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సభకు విప్లవ శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం-ఎల్)న్యూడెమోక్రసీ నాయకులు మామిడోజు వెంకటేశ్వర్లు, యానాల సత్తిరెడ్డి, సిలివేరు జానయ్య, వేముల శంకర్,అంబటి నర్సయ్య, అనిల్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగా వైభవంగా అయ్యప్ప స్వామికి అభిషేకం,పడిపూజ



**మఠంపల్లి నవంబర్ 5(ప్రజాజ్యోతి)**

సూర్య పేట జిల్లా మఠంపల్లి మండలంలోని కొత్త దొనబండ తండా,కాల్వపల్లితండా అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నందు అయ్యప్ప స్వామి అభిషేకం,పడిపూజ ఘనంగా నిర్వహించారు.బత్తుల తిరుపతయ్య గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ బుధవారం అంగరంగ వైభవంగా మంగళవాయిద్యాల మధ్య కొనసాగింది. భక్తి శ్రద్ధలతో అయ్యప్ప స్వామి పూజ తరువాత పంచామృతాభిషేకం,కుంకుమ, చందన పసుపు బస్మాభిషేకాలను చేశారు. మహా మంగళ హారతితో పూజా కార్యక్రమాలు ముగిశాయి.అయితే వివిధ ప్రాంతాల నుంచి భారీగా అయ్యప్ప మాలధారణ భక్తులు హాజరై అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా అయ్యప్ప భక్తుల పాట లతో ఆ ప్రాంతమంతా మార్మోగింది.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, ఆంజనేయ స్వాములు, భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

# హిందూపురంలో వందేభారత్ స్టాప్

**హిందూపురం,**

వందే భారత్ రైలు పది రోజుల్లోపు హిందూపురంలో ఆగుతుందని ఎంపీ బీకే పార్థసారథి తెలిపారు. హిందూపురానికి వచ్చిన ఆయన విలేకరలుతో మాట్లాడారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, తాను రైల్వేశాఖ సహాయమంత్రి సోమన్నతో మాట్లాడామని తెలిపారు. హిందూపురంలో వందే భారత్ రైలును ఆపేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారని అన్నారు. రైల్వే స్టేషన్లో ఆధునికీకరణ పనులు చేపడుతున్నామని అన్నారు. బళ్లారి నుంచి మడకశిర మీదుగా రైల్వే ట్రాక్ పనులు వేగంగా సాగుతాయని అన్నారు. చాకర్లపల్లి రైల్వే గేటువద్ద ÷÷-ల ఓవర్ బ్రిడ్జి పనులు త్వరలో ప్రారంభం అవుతాయని, దీనికి రూ.29 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఏడాదిలోపే పనులు పూర్తవుతాయని అన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ హిందూపురం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని, రూ.92 కోట్లతో పట్టణంలో రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం అవుతాయని అన్నారు. సమావేశంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట అంజినప్ప, పార్టీ కన్వీనర్ శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థనారాయణరెడ్డి, కార్పొరేషన్ డైరెక్టర్లు ఆనంద్, చంద్రమోహన్, పట్టణాధ్యక్షులు వెంకటేశ్, మంగేష్ తదితరులు పాల్గొన్నారు.

# యూపిలో ఘోర రోడ్డు ప్రమాదం

## కారును ఢీకొన్న ట్రక్కు..ఆరుగురు దుర్మరణం

**లక్నో,**

ఉత్తరప్రదేశ్లో మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బారాబంకిలోని దేవా- ఫతేపూర్ రహదారిపై ట్రక్కు కారును బలంగా ఢకొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు మృతి చెందారు. ఇద్దరికి గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి బారాబంకి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అర్పిత్ విజయవర్గియ తెలిపిన వివరాల ప్రకారం.. ఎనిమిది మందితో వెళుతున్న కారును దేవా పోలీస్ స్టేషన్ ప్రాంతంలో ట్రక్కు బలంగా ఢకొ?ట్టింది. దీంతో ఎనిమిది మందికి తీవ్ర గాయాలయ్యాయి. వారిలో ఆరుగురు మృతి చెందారు.

# సదర్ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి- యాదవ సంఘం నాయకులు.

**యాదగిరిగుట్ట,05 నవంబర్ (ప్రజా జ్యోతి):**

శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో ఈనెల 8 న నిర్వహించ తలపెట్టిన సదరు సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యాదగిరిగుట్ట యాదవ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం 6గం. భువనగిరి జూనియర్ కళాశాలలో నిర్వహించనున్న సదర్ సమ్మేళన కార్యక్రమానికి జిల్లా నుంచి యాదవ సంఘం నాయకులు, యాదవ యువత ప్రతి ఒక్కరు యాదవ కుల బంధువులందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షులు పుట్టా వీరేశం యాదవ్ కోరారు. బుధవారం యాదగిరిగుట్ట మండలంలో యాదవ సంఘం ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ముఖ్యర్ల సతీష్ యాదవ్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలోనే గణంగా రెండోసారి నిర్వహించే సదరు సమ్మేళన కార్యక్రమానికి యాదవ కుల బంధువులు అందరూ భారీ సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీక్రిష్ణ యాదవ సంఘం నాయకులు గుండబోయిన సురేష్ యాదవ్, నక్కల చిరంజీవి యాదవ్,ఆవుశేటీ రమేష్ యాదవ్, పర్వతం రంజిత్ యాదవ్, ఆఖిల బారతయాదవ మహసభ యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు పసుల బాలయ్య యాదవ్, నియోజకవర్గం అద్యక్షుడు ఆకుల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

